తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
9 జనవరి 2025
సంపుటి : 203
సంచిక : 206
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# చంద్రబాబు లక్ష్యాలకు
# అండగా ఉంటా



- భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా
- ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా
- రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి

విశాఖపట్నం,తరంగాలు
ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. -మిగతా 2 లో






## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

- 12 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి

హైదరాబాద్, తరంగాలు
రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు -మిగతా 2 లో

## కేసులు అసలు
## సమస్యే కాదు



- ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు
- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు

హైదరాబాద్, తరంగాలు
కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు -మిగతా 2 లో



## ఆప్‌కు మద్దతు పలికిన మమతా బెనర్జీ

- హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి
- ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ,
దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మద్దతు ప్రకటించినట్లు ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ -మిగతా 2 లో



## భారత భూభాగం ఆక్రమణ

బంగ్లా కథనాలను తిప్పికొట్టిన బిఎస్ఎఫ్

న్యూఢిల్లీ
భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ ఖండించింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. 'నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్డా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు -మిగతా 2 లో

## వారం పాటు ఢిల్లీ విమానాశ్రయం


- రోజూ గంటన్నరపాటు అంతరాయం
- రిపబ్లిక్ డే రిహార్సల్స్ సందర్భంగా నిర్ణయం



న్యూఢిల్లీ,తరంగాలు
ఢిల్లీ ఎయిర్ పోర్టు వారం రోజుల పాటు మూత పడనుంది. ప్రతిరోజు గంటన్నరకు పైగా ఎయిర్ పోర్టు రన్ వే మూతపడనుండటంతో ప్రయాణికులకు ఎయిర్ పోర్టు అథారిటీ కీలక సూచనలు చేసింది. జనవరి 19 నుంచి 26 వరకు ఢిల్లీ ఎయిర్ పోర్టు రన్ వే రోజూ 145 నిమిషాలు మూతపడనుందని అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఈ వారం రోజులు ఉదయం 10.20 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు రిపబ్లిక్ సెలబ్రేషన్స్ లో -మిగతా 2 లో

## స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

- ఇస్రో కొత్త చీఫ్



తిరువనంతపురం,
ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా -మిగతా 2 లో

## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

- 25 లక్షల ఆరోగ్యబీమా ప్రకటించిన కాంగ్రెస్
- శీష్‌మహల్ విమర్శలపై ఆప్, బిజెపిల ఆందోళన



న్యూఢిల్లీ,తరంగాలు
దేశ రాజధాని దిల్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ దిల్లీ వాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా 'జీవన్ రక్ష యోజన' అనే పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామని కాంగ్రెస్ హమీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ బుధవారం -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు. నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ. 'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందు కుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

# కేసులు అసలు సమస్యే కాదు

(మొదటి తరువాయి)

పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మొత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు దిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు. ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. దిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

# వారం పాటు ఢిల్లీ విమానాశ్రయం మూత

(మొదటి తరువాయి)

భాగంగా మూసివేయ నున్నారు. ప్రతిరోజూ ఈ సమయంలో డ్రిల్స్, డ్రెస్ రిహార్సల్స్, రిపబ్లిక్ డే పరేడ్ తదితర కార్యక్రమాలు ఉండనున్నాయి. రిపబ్లిక్ డే వేడుకల కోసం భద్రతా కారణాల దృష్ట్యా నోటామ్ ఢిల్లీ విమానాశ్రయం రన్‌వే జనవరి 19 నుంచి జనవరి 26 వరకు ప్రతిరోజూ 145 నిమిషాల పాటు మూసివేయబడుతుంది. ఉదయం 10:20 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు రిహార్సల్స్, రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ వారం రోజులపాటు మధ్యాహ్నం వరకు ఢిల్లీ ఎయిర్ పోర్ట్ రన్‌వే మూసివేస్తే 1,300 కంటే ఎక్కువ విమానాలకు అంతరాయం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విమానయాన పరిశోధన సంస్థ సిరియమ్ ప్రకారం 1,336 విమానాలపై ఈ ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. వాటిలో 665 బయలుదేరేవి కాగా, 671 రాకపోకలు సాగించేవన్నారు. దీంతోపాటు టొరంటో, వాషింగ్టన్, తాష్కెంట్, కొలంబో వంటి గమ్యస్థానాలకు వెళ్లే అంతర్జాతీయ విమానాలు కూడా ప్రభావితమయ్యాయి. ఈ క్రమంలో కొన్ని విమానాలు పూర్తిగా రద్దు కాకుండా రీషెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంటుంది. ఇటీవల ఢిల్లీలో పొగమంచు గరిష్ట స్థాయికి చేరుకున్న కారణంగా వందల సంఖ్యలో విమానాలు ఆలస్యం అయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఢిల్లీకి వచ్చే, ఢిల్లీ నుంచి బయలుదేరే ప్రయాణీకులు ప్రయాణించే ముందు విమాన మార్పుల సమాచారం గురించి తెలుసుకోవాలని సూచిస్తున్నారు. అప్‌డేట్‌ల కోసం మీ ఎయిర్‌లైన్ ఫోన్ నంబర్, ఇమెయిల్ వంటివి అందుబాటులో ఉంచుకోవాలని చెబుతున్నారు. వీలైతే పరిమిత గంటల తర్వాత విమానాలను రీబుక్ చేసుకోవాలని అంటున్నారు. రద్దు చేసిన సందర్భంలో విమానయాన సంస్థలు సాధారణంగా ప్రత్యామ్నాయ విమానాలు లేదా వాపసులను అందిస్తాయి. చివరి నిమిషంలో మళ్లీ నమోదు చేసుకోవాలి. ఈ క్రమంలో అధిక ఖర్చులకు సిద్ధంగా ఉండాలని కూడా పలు సంస్థలు చెబుతున్నాయి. విమానయాన సంస్థలు దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలతో సమన్వయం చేస్తున్నందున షెడ్యూల్ మార్పులు, విమాన రద్దు వంటి కార్యకలాపాల గురించి నివేదికలను పంపిస్తుంది. అయినప్పటికీ ఢిల్లీలో దాదాపు పూర్తి సామర్థ్యంతో పాటు ముంబై విమానాశ్రయంలో పరిమితుల కారణంగా విమానాల రీషెడ్యూల్ వంటి సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.

# స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

# గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

(మొదటి తరువాయి)

చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ పక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

# భారత భూభాగం ఆక్రమణ

(మొదటి తరువాయి)

వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి' అని బీఎస్ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది. అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్నట్లు బీఎస్ఎఫ్ వివరించింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్ఎఫ్ అభిప్రాయపడింది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది. మాల్దా జిల్లాలో సుక్‌దేబ్‌పుర్‌లో సరిహద్దుల వెంట బీఎస్ఎఫ్, బీజీబీ గార్డ్స్‌కు మధ్య ఫెన్సింగ్ విషయంలో గొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ తర్వాత బీఎస్ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలు పెట్టారు.

# ఆప్‌కు మద్దతు పలికిన మమతా బెనర్జీ

(మొదటి తరువాయి)

కేజ్రీవాల్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'థాంక్యూ దీదీ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'దిల్లీ ఎన్నికల్లో ఆప్‌నకు తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. మమత దీదీకి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. థాంక్యూ దీదీ. మా మంచి చెడుల్లో మీరు ఎల్లప్పుడూ అండగా నిలిచారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాజా పరిణామంతో దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌నకు మద్దతుగా నిలిచిన 'ఇండియా' కూటమి మిత్రపక్షాల జాబితాలో తాజాగా ఆప్ చేరడం గమనార్హం. గతంలో సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించాయి. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఆప్.. ఆ తర్వాత జరిగిన హరియాణా ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. దిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2015లో 67 స్థానాలు గెలుచుకొని తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్.. ఆ తర్వాత 2020లో 62 సీట్లతో అధికారం నిలబెట్టుకుని ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేస్తోంది.

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

(మొదటి తరువాయి)

అధికారంలో ఉన్నప్పుడు ఇదే పథకాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. దిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 'ప్యారీ దీదీ యోజన' పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలాఉండగా.. దేశ రాజధాని దిల్లీలో జరిగే ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 70 శాసనసభ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో దిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఆప్, భాజపా ఏ వేదికా వదలకుండా విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ సమయంలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్ అంటూ భాజపా చేస్తోన్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా 'నిజాన్ని చూపిస్తాం' అంటూ ఆ పార్టీ సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ మీడియాను తీసుకొని ఆ అధికారిక నివాసం వద్దకు వెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి, ఎంపీ అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్ నేతలు మండిపడ్డారు. దాంతో సీఎం నివాసం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. ఆ అధికారిక నివాసంలోకి వెళ్లేందుకు ఆప్ నేతలకు అనుమతి లేదని పోలీసులు తేల్చిచెప్పారు. దానిలో భాగంగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. భారీగా పోలీసులను మోహరించారు. 'ఎవరినీ లోపలికి అనుమతించ వద్దంటూ పైనుంచి ఆదేశాలు వచ్చాయని పోలీసులు చెప్పారు. ఈ పోలీసు చర్య భాజపాకు సంతోషాన్ని కలిగిస్తుంది' అని సౌరభ్ విమర్శించారు.

# జగత్ సింగ్ ధల్లైవాల్ దీక్షను విరమణ చేయించాలి

-ఏఐకేఎంఎస్ డిమాండ్ కేంద్ర ప్రభుత్వం దిష్టిమో దగ్ధం




**మహబూబాబాద్ బ్యూరో జనవరి8 ( తరంగాలు)**
ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం పంటల గిట్టుబాటు ధరల సమగ్ర చట్టం (ఎం ఎస్ పి) అమలు చేయాలని పంజాబ్ రాష్ట్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) నాయకులు జగత్ సింగ్ దాల్లైవాల్ గత 45 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం నిరసిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.అనంతరం కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జడ సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ గతంలో మోడీ ప్రభుత్వము తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని సంవత్సరాల కొద్దీ ఢిల్లీ రాజధాని లో ఆందోళన నిర్వహించడంతో మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గి నల్ల చట్టాలను రద్దు చేస్తూ పంటల గిట్టుబాటు ధరల సమగ్ర చట్టం (ఎం ఎస్ పి)ని అమలులోకి తీసుకువస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని పంజాబ్ హర్యానా ఉత్తర ప్రదేశ్ కు చెందిన రైతులు దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు బయలుదేరుతుండగా వారిని దిగ్బంధనం చేసి ఢిల్లీ సరిహద్దులో అడ్డుకోవడంతో ఎస్ కే యం నాయకులు జగత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం జరిగింది. నేటికి 45 రోజులు కావస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోషణీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా గిట్టుబాటు ధరలు చటం హామీని అమలు చేసి దీక్షను విరమింప చేయించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ాార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న భానోత్ నరసింహ చిర్ర యాకన్న గజ్జి లింగన్న అడ్డూరి వెంకన్న తోకల వెంకన్న చింత వెంకన్న రామచంద్ర మురళి మురళీకృష్ణ పర్వత కోటేష్ తదితరులు పాల్గొన్నారు

## పలు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు





**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పలు బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు.బుధవారం రోజున పంగ రాజు తండ్రీ పంగ అంజయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారిని పరామర్శించారు. కొలనుపాక గ్రామంలో పారుపల్లి నర్సింహులు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.కొలనుపాక గ్రామంలో దర్శనం సుదర్శన్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## రోడా మేస్త్రి నగర్-బి లో పాదయాత్ర చేసిన రషీదా మహమ్మద్ రఫీ.



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్‌లోని రోడా మెస్త్రీ నగర్-బి లో బుధవారం పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు.ఈ పాదయాత్రలో మున్సిపల్ అధికారులతో కలిసి రషీదా మహమ్మద్ రఫీ సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దృష్టి సారించారు. రోడ్లు,మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచే దిశగా తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ శిరీష, ఏఈ నాగరాజు,వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, ఏంటమలజీ ఏఈ అరుణ్ కుమార్, ఈఎఫ్ఏ అశోక్, సాయి,ఎస్ఎఫ్ఏ గోపాల్, జీవన్, ఎలక్ట్రీషియన్ నరేష్, వాటర్ లైన్ మ్యాన్ గంగాధర్, బి ఆర్ ఎస్ పార్టీ సభ్యులు స్థానిక నాయకులు షఫీ భాయ్ , సర్వర్ భాయ్, యూసుఫ్ భాయ్, హనీజ్ భాయ్, వాహిద్ భాయ్, షబ్బీర్ భాయ్, నయీమ్ భాయ్, వాహబ్ భాయ్, సలీం భాయ్, సిద్ధిక్ భాయ్, ముజాహిద్ భాయ్, అజర్ భాయ్, ఏజాజ్ భాయ్, సాయి కిరణ్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహా రథయాత్రను జయప్రదం చేయలి

జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ

**సూర్యాపేట జిల్లా బ్యూరో,తరంగాలు**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెడుతున్న చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహాప్రదర్శన విజయవంతం చేయాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, కవి, గాయకుడు మాదిగ ముద్దుబిడ్డ ఏపూరి సోమన్న కళాబృందం రథయాత్ర ప్రారంభమైనది ఈ రథయాత్ర జనవరి 9 సాయంత్రం హుజుర్ నగర్ పట్టణం లో జరగనున్నది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలం,గ్రామం నుండి నా మాదిగ జాతి ముద్దుబిడ్డలు,యువత పార్టీలకు అతీతంగా జాతి కోసం ప్రతి ఒక్కరూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు డప్పు తీసుకొని హుజూర్ నగర్ పట్టణంలో జరుగు లక్ష డప్పులు వెయ్యి గొంతులు రథయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.


## ప్రతి ఏకరాకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం భువనగిరి ఎమ్మెల్యే కుంభం





**ఆలేరు ఆర్సీ, జనవరి 08 (తరంగాలు) :**
ప్రతి ఏకరాకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసిన సందర్భంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. తుర్కపల్లి మండలం పల్లెపాడు వద్ద ఆగి ఉన్న 5కిమీ కాల్వ పనులు పూర్తి చేయించి కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా వడపర్తి, అనంతారం, తాజ్ పూర్, హన్మపురం, భువనగిరి చెరువులు వడపర్తి కత్వ నుండి భువనగిరి మండలంలోని గ్రామాలకు మరియు బీబినగర్ చెరువుకు నీటిని విడుదల చేసిన సందర్భంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు చేశారు. నీటిని విడుదల చేయటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు గత పాలకుల వైఫల్యంతో రైతులు నష్టపోయరని అన్నారు.రైతులతో అధికారులతో మాట్లాడి సమిష్టి కృషి తో ఈ రోజు కాల్వ పనులు పూర్తి అయ్యాయని అన్నారు.5కిమీ ఆగి ఉన్న కాల్వను 10రోజుల్లో పూర్తి చేసామని గత పాలకులు పది ఏండ్లు అయిన పూర్తి చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ, పిసిసి డెలిగేట్ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆలేరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వాగులో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం 3కోట్ల46 లక్షల 60వేల రూపాయల నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.అనంతరం కొలనుపాక గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు పట్టణంలో 50లక్షల రూపాయల నిధులతో మహిళా శక్తి భవనంతో పాటు ఇందిరమ్మ డెమో ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశారు.ఆ తర్వాత గుండ్ల గూడెం గ్రామంలో 5లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు. ఆలేరు మండలం శారజిపేట గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 3కోట్ల46 లక్షల 60 వేల నిధులతో ఈ చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం జరుగుతుందని,ఈ చెక్ డ్యామ్ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.గంధమల్ల నుండి మరోసారి రైతులకోసం నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ నుంచి రైతులకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవసరమయ్యే లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఈ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. గ్రామాల్లో మిగిలిపోయిన రోడ్లను భవనాలను నిర్మాణం చేసుకొని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

## రేహశ్రీ ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యం మృతుని కుటుంబానికి అందచేత



**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
పందుల స్వామి తండ్రి పందుల మల్లయ్య ఇటీవల అనారోగ్యం కార ణంగా పరమవదించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులను పలకరించి వారికి 50 కిలోల బియ్యం రేహశ్రీ ఫౌండేషన్ ద్వారా కొత్తపల్లి గోవర్ధన్ అందచేసారు.

## వల్లపు సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే



**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో వల్లపు సత్యనారాయణ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. వారితో పాటు గ్రామ మాజీ సర్పంచ్ మంత్రి రాజు, వార్డు సభ్యులు, పార్టి నాయకులు, కార్యకర్తలు వారి వెంటా ఉన్నారు.

## యాదగిరిగుట్ట ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ గోపి సస్పెన్షన్

**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో నిబంధనలకు విరుద్ధంగా 150 ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేశారని నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేశామన్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ రవి.

## ఎంపీడీఓ ఆఫీసులో ఇందిరమ్మ ఇండ్లపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మండల పరిషత్తులో బుధవారం రోజు పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లపై సమావేశము నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే సమగ్రమైన సమాచారాన్ని అందివ్వగలిగేలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె రాములు నాయక్ మరియు ఇన్చార్జి ఎంపీఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సహృదయ అనాధ ఆశ్రమంలో మేడి స్వామి మౌర్య జన్మదిన వేడుకలు

**-బ్రేడ్స్ పంపిణీ చేసిన మేడి స్వామి మౌర్య**




**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ యువకులు జర్నలిస్ట్ మేడి స్వామి మౌర్య పుట్టినరోజు సందర్భంగా రాయగిరిలో ఉన్న సహృదయ అనాధ ఆశ్రమంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా వారితో జరుపుకున్నారు.అనంతరం బ్రేడ్స్ పంపిణీ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం చేసే సహాయం చిన్నదే కావచ్చు కానీ ఒక పూట వారి కడుపు నింపే అదృష్టం దక్కింది అని అన్నారు. వారితో ఎస్కె యాకుబ్ పాషా, బొంగు ప్రశాంత్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నర్సరీలను విజిట్ చేసిన ఏపీఓ రమేష్



**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్ గ్రామ నర్సరీలను ఆకస్మికంగా విజిట్ చేశారు. సర్వపల్లి, రాయిపల్లి, ఆత్మకూరు(ఎం)నర్సరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, టీఏలు దంతూరి శ్రీశైలం గౌడ్, జెమాండ్ల యాదిరెడ్డి, ఏఫ్ఏలు దంతూరి శ్రీనివాస్ గౌడ్, బోడ రేణుక,నర్సరీ వాచర్లు పాల్గొన్నారు.

## టిపిపి వైస్ చైర్మన్ బండ్రు శోభారాణిని మర్యాద పూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ నేతలు

**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**



తెలంగాణ రాష్ట్ర మహిళా కో-ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ టిపిపి వైస్ ప్రెసిడెంట్ బండ్రు శోభారాణిని మర్యాదపూర్వకంగా కలిసిన మోటకొండూరు మండల యువజన కాంగ్రెసు పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్, మోటాకొండూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మరుమాముల సందీప్, గంజి నరేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..

**-ఎన్నో ఏళ్లుగా ఉన్న నారాయణపురం,ఆలేరు భూముల సమస్యను తీర్చిన ప్రజా ప్రభుత్వం**
**-ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్**



**కేసముద్రం, జనవరి 8, (తరంగాలు)**
గత ప్రభుత్వం తప్పిదం వల్ల కొన్నేళ్లుగా వివాదాస్పదంగా మారిన భూముల విషయంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో ని కేసముద్రం మండలంలోని నారాయణపురం ,ఆలేరు, గ్రామ రైతులకు ప్రజా ప్రభుత్వం లో ఊరటలభించింది. సర్వేనెంబర్ పట్టాదారు కాలంలో ఉన్న 'అడవి/ ఫారెస్ట్' అనే పదాలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో రైతుల కష్టాలు గట్టెక్కాయి.పట్టాదారు కాలంలో 'అడవి, ఫారెస్ట్' అని వస్తుందని సంబంధింత రైతులు ఎమ్మెల్యే మురళీ నాయక్ దృష్టి కి తీసుకువచ్చారు.దీంతో సంబంధిత సమస్యను ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయమై జిల్లా రెవెన్యూ,అటవీశాఖాధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అవి పట్టా భూములుగా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక అందించారు.నివేదిక ఆధారంగా 'అడవి/ ఫారెస్ట్' ల పేర్లను తొలగించాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు.దీనితో పాటు గా అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేయాలని సంబంధం లేని వ్యక్తుల పేరిట భూములు తారు మారు కాకుండా చూడాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఎలాంటి అవినీతికి తావులేకుండా సమస్యను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గత ప్రభుత్వ వైఫల్యాలతో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను ప్రజా ప్రభుత్వంలో తీర్చడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల అవగాహన ఉండాలి

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 8 (తరంగాలు)**
ప్రజలలో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించే కార్యక్రమమైనా సైబర్ జాగృక్త దివాస్ లో భాగంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా మొత్తం ప్రస్తుతం అతి ఎక్కువగా జరుగుతున్న సైబర్ క్రైమ్ అయినటువంటి డిజిటల్ అరెస్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.డిజిటల్ అరెస్ట్ లో భాగంగా సైబర్ నేరస్తులు వివిధ లా ఎన్ఫోరసెమెంట్ ఆఫీసర్లు లాగా అనగా సిబిఐ ఆఫీసర్ల లాగా, వివిధ రాష్ట్రాల పోలీసులు లాగా , ED ఆఫీసర్ల లాగా, నార్కో ట్రిక్ డ్రగ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు లాగా, కస్టమ్స్ అఫిషియల్స్ లాగా , తదితర ప్రభుత్వ ఉద్యోగులుగా నటిస్తూ, అమాయకులైన ప్రజలను మీరు చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్నారు అని,



అనగా మీయొక్క పార్సిల్ లో డ్రగ్స్ దొరికాయాని, మీరు మనీ లాండరింగ్ లో ఇన్వాల్వ్ అయ్యారని, మీ కూతురు లేదా మీ కొడుకు క చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నవారు అని పలు రకాలుగా బెదిరిస్తూ, పోలీస్ ఆఫీసర్ లాగా వివిధ ప్రభుత్వ ఉద్యోగులు లాగా వేషధారణ వేసుకుని, వీడియో కాల్ చేస్తూ లేదా మామూలు కాల్ చేస్తూ, అమాయకులను నమ్మించడానికి మరియు బెదిరించడానికి నకిలీ FIR లను,నకిలీ అరెస్టు వారెంట్లను వివిధ ప్రభుత్వ శాఖల పేరుమీద తయారుచేసి , మీరు అరెస్టు కాకుండా ఉండాలంటే మాకు డబ్బులు పంపాలని, లేకుంటే వెంటనే అరెస్ట్ చేస్తామని చెప్పేసి అమాయకులను మోసం చేస్తున్నారు.ఎ ప్రభుత్వ అధికారి కూడా విచారణను కాల్స్ ద్వారా కానీ వీడియో కాల్స్ ద్వారా కానీ చెయ్యరు మరియు అరెస్టును తప్పించడానికి ఎటువంటి డబ్బులను డిమాండ్ చేయరు అని ప్రజలు గమనించాలి. సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1 9 3 0 నెంబర్ కు లేదా Cybercrime.gov.in వెబ్సైట్లో వెంటనే ఫిర్యాదు చేయాలి

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం

**సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి**






**హన్మకొండ,08 జనవరి, తరంగాలు :**
సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు యువత, పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ హంటర్ రోడ్ లోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు.విద్యార్థినిలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి కన్న తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీకి సిద్ధం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మల్లేమడుగు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.ప్రభుత్వ లక్ష్యం మేరకు సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలోని మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.మల్లెమడుగు గ్రామంలో మూడు బ్లాక్ లలో నిర్మిస్తున్న 84 ఇండ్లు,పరిసరాలను కలెక్టర్ తిరిగి క్షుణంగా పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి దశలో ఉన్న చిన్న, చిన్న పనులను రెండు రోజులలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంక్రాంతి లోపు అర్హులైన నిరుపేద లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీకి సిద్దం చేయాలని అన్నారు.డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించే వారికి కావలసిన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని అదేశించారు.మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ లో 29,నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని,వీటిని పేదలలో నిరుపేదలకు,అర్హులైన వారిని ఎంపిక చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,ఖమ్మం అర్బన్,రూరల్ మండల తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెండు రోజుల శిక్షణ తరగతులు



**కేసముద్రం, జనవరి 8, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదికలో నీరు మరియు భూమి యాజమాన్య శిక్షణ మరియు పరిశోధన రాజేంద్రనగర్,హిమాయత్ సాగర్ హైదరాబాద్ శాస్త్రవేత్తల వారి ఆధ్వర్యంలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు రెండవ రోజు ముగింపు శిక్షణలో కార్యక్రమంలో భాగంగా వాలంటరీ డైరెక్టర్ హైదరాబాద్ విజయ గౌర్ మరియు మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయనిర్మల,ఏడిఏ మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాసరావు,కె వి కే మల్యాల శాస్త్రవేత్త బి.క్రాంతి కుమార్,డిహెచ్ఎస్ఓ మరియన్న లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.నేల,నీటి వినియోగం, భూ సంరక్షణ పద్ధతులు,సేంద్రీయ వ్యవసాయం,ఆయిల్ ఫామ్ తోటల మీద పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది.నేల మరియు నీటి సంరక్షణ మీద పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వర్షా దారిత ప్రాంతాలలో నేల మరియు నీటి సంరక్షణ పద్ధతులు,డ్రిప్ ఇరిగేషన్ మరియు స్పింకులర్ల ఇరిగేషన్ వాడకము,వర్షపు నీటిని నిలువ చేసే పద్ధతులు,నీటి కుంటలు,మల్చింగ్ విధానము,చిన్న చెక్ డ్యాం లో వర్షపు నీటి సంరక్షణ, బావులలో నీటిమట్టం పెంపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నీరు మరియు భూమిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.వరి సాగులో నీటిని ఆదా చేసే పద్ధతులు,మెట్ట పంటలలో బిందు మరియు తుంపెర సేద్యం వలన కలిగే ప్రయోజనాల గురించి శిక్షణ ఇచ్చారు.ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు,రెండు రోజుల శిక్షణ అనంతరం, జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు,నేల మరియు నీటి సంరక్షణ మీద ప్రతి ఒక్కరికి బులెటిన్ తో పాటుగా ట్రైనింగ్ సర్టిఫికెట్ లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయనిర్మల, వాలంటరీ డైరెక్టర్ విజయ గౌర్, డిహెచ్ఎస్ఓ, మరియన్న,ఏ డి ఏ మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోవాలంటరీ ఏడీఏ కే సునీత,ఏసన్నపూర్ ఎస్.అన్నపూర్ణ,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న,డీఈవో ఆఫీస్ సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు జిల్లాలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా

### -తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు..





**పాలేరు ఆర్సీ.08జనవరి (తరంగాలు)** రక్తదాన కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుగార,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. వంద మంది కి పైగా రక్తాదానం చేసినారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు , బెల్లం వేణుగోపాల్, పున్నం బ్రహ్మయ్య , భాష బోయిన వీరన్న,వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నాగుబండి శ్రీనివాసరావు మాజీ జడ్పీటీసీ ఎండ్లపల్లి వరప్రసాద్ ,మల్లేడి వెంకన్న ,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ, మేకల ఉదయ్, మాదాస్ ఆదాము బీసీ సెల్ నూకల మల్లయ్య మాజీ ఎంపిటిసి బజ్జురి రామిరెడ్డి, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు రమేష్ ,యల్లయ్య, వేంకులు, సంగయ్య, ణాల చారి దాసరి వెంకన్న, ఉపేంద్ర చారి, రామ్మూర్తి, వడ్త్యా సైదులు, పడిశాల గోపి,ఉపయ్య,ఉదయ్, కొలిసేటి శీను, కాసాని ఉపేందర్, అప్పల అంజయ్య వడ్త్యా రాజేష్, మోహన్, భీముడు, మాజీ ఎంపిటిసి దోనకొండ వీరయ్య నాలుగు మండలాల నాయకులు అభిమానులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు సత్వరమే స్పందించాలి





### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**నర్సంపేట, ఆర్సి జనవరి 8, తరంగాలు:** నర్సంపేట ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్అంబర్ కిషోర్ ఝూ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు. గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్సీ,ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు అధికారులు చోరవ చూపించాలని, నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులలు పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు అధికారులతో కల్సి ఏసీపీ కార్యాలయము ప్రాంగాణంలో మొక్కలను నాటారు, ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఈ. ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసిపి కిరణ్ కుమార్ ,నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి రమణ, చంద్రమోహన్, ఎస్.ఐ లు అరుణ్ కుమార్, రవి , మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# ఆధార్ సేవా శిబిరాన్ని ప్రారంభించిన

### తహసిల్దార్ ముప్పు కృష్ణ



**నల్లబెల్లి, జనవరి 8,తరంగాలు:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తహశీల్దార్ కార్యాలయం నందు ఆధార్ సేవ శిబిరాన్ని బుధవారం తహశీల్దార్ ముప్పు కృష్ణప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.ఈనెల 17వరకు , ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు ఈ అవకాశన్ని అందరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఆధార్ కార్డుకు సంబంచిన సమస్యలను పరిష్కరించుకోవాలనితెలిపారు.

# ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలి..



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 08(తరంగాలు):** అడవిదేవులపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ భూములకు ఎంజయ్ మెంట్ సర్వే నిర్వహించి పట్టాలు మంజూరు చేయాలని నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి ని విజ్ఞప్తి చేసిన లిమండల యువజన నాయకులు కొర్ర అశోక్ నాయక్ ఏళ్లుగా తాతల కాలం నాటి భూములు అనుభవంలో ఉండి సాగు చేసుకుంటున్న వాటికి గత ప్రభుత్వం తెచ్చిన ధరణి యాప్ కారణంగా పట్టాలు లేకుండా అయిపోయాయని ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే మా పక్కనే ఉన్న తిరుమలగిరి మండలంలో సర్వే నిర్వహించి పట్టాల పంపిణీ దశలో ఉన్నాయని ఆ మండలంలో ఏ విధంగా సర్వే పూర్తి చేసి పట్టాలు మంజూరు చేశారో అదే విదంగా మా అడవిదేవులపల్లి మండలంలో కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పట్టాలు మంజూరు చేయాలని ఎందుకంటే పట్టాలు లేక ప్రభుత్వం నుండి అందించే ప్రతి సహాయాన్ని కోల్పోతున్నామని గిరిజనులు అధికంగా ఉండి చాలా వెనుకబాటు గురవుతున్నా మండలం కనుక త్వరగా కలెక్టర్ చొరవ తీసుకొని అట్టి భూములకు పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ సత్వరమే చెల్లించాలి

### -పభుత్వం ఆదేశాలు ఇచ్చి కూడా నెల రోజులు.
### -ఇంకా జాప్యం చేయడం సబబు కాదు
### -రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలని డిమాండ్
### -టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్



**కేసముద్రం, జనవరి 8, (తరంగాలు)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వర్తించిన, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంతవరకు రెమ్యునరేషన్ చెల్లించలేదని, ఇప్పటికైనా జాప్యాన్ని నివారించి తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లించాలని తెలంగాోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు.బుధవారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలని ,అలాగే డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పించాలని కేసముద్రం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వర్తించారని, ప్రభుత్వం నిర్దేశించిన తక్కువ సమయంలో ఈ సర్వే ని పూర్తి చేయుటకు గాను సెలవు రోజుల్లో సైతం వీరు సర్వే నిర్వహించారని అన్నారు. సెలవు రోజుల్లో కూడా వీళ్లు సర్వే డ్యూటీ చేసినందున సిసిఎల్ మంజూరీ చే ం ు ం చ ు కో వ డా ని కి అవసరమైన డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు . అలాగే డిసెంబర్ ఆరవ తేదీననే సర్వే సిబ్బందికి ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందని , కానీ ఇంతవరకు ఆ సిబ్బందికి డబ్బులు ఇవ్వలేదని వాపోయారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు జరిగిన, జరుగుతున్న జాప్యాన్ని నివారించి తక్షణమే రెమ్యునరేషన్ చెల్లించేలాగా తగిన చర్యలు తీసుకోవాలని సురేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి వీసం నర్సయ్య, ఉపాధ్యాయులు రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు మహిళలు బైండోవర్

**నల్లబెల్లి, జనవరి 8, తరంగాలు:**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామంలో మంగళవారం సాయంత్రం ముగ్గురు మహిళలు చిత్తూ కాగితాలు ఏరుకుంటూ అక్కడ ఒక ఇంటి ముందు అనుమాన స్పదంగా తిరుగుతూ ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకుంటుండగా స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా అనుమానస్పదంగా ఉండటం తో వారిని పట్టుకుని బైండొవర్ చేయటం జరిగిందని నల్లబెల్లి ఎస్ ఐ.వి.గోవర్ధన్ తెలిపారు

# క్రిస్టియన్ మైనారిటీలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం : తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" క్రింద అందించు ఉచిత కుట్టు మిషన్ల కొరకు క్రిస్టియన్ మైనారిటీ మహిళలు ఆన్లైన్ వెబ్ సైట్ tgobmms.cgg.gov.in లో ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కనీసం 5వ తరగతి విద్యార్హత కలిగి, 21 నుండి 55 సంవత్సరాల వయస్సు గల నిరుపేద, నిరాశ్రయులు,వితంతువు, విడాకులు అయిన మహిళలు,అనాధ,ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఆన్ లైన్ చేసిన తర్వాత దరఖాస్తుతో పాటు బిసి-సి కుల ధృవీకరణ పత్రం/బాప్టిసమ్ సర్టిఫికేట్, తెల్ల రేషన్ కార్డు /ఆహారభద్రత కార్డ్, తెల్ల రేషన్ కార్డు /ఆహారభద్రత కార్డ్ రెండూ లేకపోతే గ్రామీణ ప్రాంతం వారికి లక్షన్నర,పట్టణ ప్రాంతం వారికి రెండు లక్షలు మించకుండ ఆదాయ ధృవపత్రం,నివాస ధ్రువీకరణకు ఆధార్ కార్డు,వయస్సు ధృవీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డ్/ఆధార్ కార్డ్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా నేర్చుకున్న టైలరింగ్ సర్టిఫికేట్, విద్యార్హత సర్టిఫికెట్ కాపీలను జత చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయములో సమర్పించాలని,ఇతర వివరాల కొరకు సెల్ నెంబర్ 9704003002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా కృష్ణంరాజు





**చెన్నారావుపేట తరంగాలు జనవరి 08**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయత్ కార్యదర్శి కృష్ణంరాజు తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.మంగళవారం వరంగల్ జిల్లాలోని గ్రీన్ స్క్వేర్ ప్లాజా భవనంలో జరిగిన సమావేశంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం వరంగల్ జిల్లాపంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నికల్లో కృష్ణంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.టిపిఎస్ఎఫ్ నూతన కార్యవర్గంలో వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా సీనియర్ కార్యదర్శి రామారావు, వైస్ ప్రెసిడెంట్ వికాస్, జాయింట్ సెక్రెటరీ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీరన్న, జనరల్ సెక్రెటరీ మధు, రమ్య, శారద, నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.టిపిఎస్ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులు కృష్ణంరాజు మాట్లాడుతూ:పంచాయితీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని, ప్రతి పంచాయతీ కార్యదర్శికి తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం అండగా ఉంటుందని తెలిపారు.

# దాడిలో గాయపడిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లుని పరామర్శించిన గజరాజు కాశీనాథ్



**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు):**
మంగళవారం రోజు కాంగ్రెస్ గుండాలు బిజెపి రాష్ట్ర కార్యాలయంపైన చేసిన దాడిలో గాయపడిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసంవెంకటేశ్వర్లుని పరామర్శించిన ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, ఫకీర్ రాజేందర్ రెడ్డి, పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, కాదు రచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని రేణుకకు ఎన్.ఎఫ్.హెచ్.సి ఫౌండేషన్ ఆర్థిక సహకార

**-దాత ధారావత్ మోతిలాల్ సహకారంతో 12,000 అందజేత**






**కేసముద్రం, జనవరి 8, (తరంగాలు)**
కేసముద్రం మండలం సప్పిడిగుట్ట తండాకు చెందిన నిరుపేద గిరిజన విద్యార్థిని సపావత్ రేణుక చదువులో ముందుకు సాగేందుకు నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) తన దాతృత్వాన్ని చాటుకుంది.రేణుక తండ్రి అనారోగ్యంతో మరణించిన తర్వాత,ఆమె తల్లి రోజువారీ కూలి చేసి కుటుంబాన్ని పోషిస్తున్నప్పటికీ కాలేజీ ఖర్చులు భరించలేకపోయారు. ఈ పరిస్థితిని గుర్తించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోహన్ (సైంటిస్ట్) 2023 నుండే రేణుకకు తమ మిషన్ "విద్య విజ్ఞాన్ సేవ" లో భాగంగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.రేణుక ప్రస్తుతం రేణుక జిల్లెల్లలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం లో బి.ఎస్.సి. అగ్రికల్చర్ 3వ సంవత్సరం చదువుతున్నదని,వ్యవసాయ శాస్త్రవేత్త కావాలని కలగన్న రేణుకకు ఆ కల సాకారం చేసేందుకు ఫౌండేషన్ తన సహకారం అందిస్తోందనీ తెలిపారు.దాత ధారావత్ మోతిలాల్ ఈ సంవత్సరం సెమిస్టర్ కోసం కాలేజీకి అవసరమైన 12,000 రూపాయలను అమెరికాలో నివసిస్తున్న తెలంగాణ వాసి ధారావత్ మోతిలాల్ తన తండ్రి ధారావత్ భావుసింగ్ జ్ఞాపకార్థం దానం చేశారనీ తెలిపారు.ఈ మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు.గత రెండేళ్లలో మోతిలాల్ మొత్తం 31,500 రూపాయలు రేణుకకు సహాయంచేశారన్నారు.ఫౌండేషన్ ఇప్పటివరకు రేణుకకు 60,000 ఆర్థిక సహకారం అందించినట్లు మోహన్ తెలిపారు.ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థికంగా సహకరించడంలో ఎప్పుడూ ముందుంటుందనీ, రేణుక లాంటి విద్యార్థులు తమ విద్య పూర్తి చేసి మంచి భవిష్యత్తు నిర్మించడమే ఫౌండేషన్ లక్ష్యం, అందరూ కలిసివస్తే మరింత మంది పేద విద్యార్థులకు సహాయం చేయగలమని ఈ సందర్భంగా మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అపార్ ఐడి ఎంట్రీ వివరాలను పరిశీలించిన బాలిక విద్యాభివృద్ధి అధికారి ఫ్లోరెన్స్.





**చెన్నారావుపేట తరంగాలు జనవరి 08**
ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి-ఫ్లోరెన్స్అన్ని రంగాల్లో ముందంజలో ఉప్పరపల్లి విద్యార్థులు: హెచ్ఎం జయదేశవ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు,కార్పొరేటువిద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆధార్ తరహాలో అపార్(ఆటోమేటెడ్ పర్మనెంట్అకాడమిక్ అకౌంరిజిస్ట్రీ)గుర్తింపుకార్డుఅందుబాటులోకి రానుందని వరంగల్ జిల్లా జెండర్ మరియు ఈక్విటీ కోఆర్డినేటర్ కొల్లూరు ఫ్లోరెన్స్ తెలిపారు.వన్ నేషన్- వన్ ఐడీ' పేరుతో ఈ కార్డులు దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఇచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోందని, అందులో భాగంగానే విద్యార్థుల నమోదు తీరును ఈరోజు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో పరిశీలించామని ఫ్లోరెన్స్ తెలిపారు.ఆధార్‌తో అనుసంధానం చేసిన ఈ ప్రత్యేక సంఖ్యను నమోదుచేస్తే చాలు.. విద్యార్థి కుటుంబ వివరాలు, మార్కుల సర్టిఫికేట్లు తదితర వివరాలన్నీతెలుసుకోవచ్చని,ప్రవేశ పరీక్షల దరఖాస్తుల్లోనూ ఈ సంఖ్యను నమోదుచేస్తే సరిపోతుందన్నారు.అపార్ కార్డుతో దేశంలో కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర పొందుపరిచి ఉంటాయన్నారు.విద్యార్థి ఎల్‌కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు అన్ని వివరాలు ఇందులో ఉండనున్నాయన్నారు.ఈ కొత్త కార్డును ఆధార్ సంఖ్యతోపాటు 'అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ)' అనే ఎడ్యులాకర్‌కు అనుసంధానించడం జరుగుతుందని, ఈ అపార్ నెంబర్‌నే విద్యార్థిజీవిత కాలఐడీగాపరిగణించనున్నారని తెలిపారు. దీంట్లో విద్యార్థి అకడమిక్ జర్నీ, విద్యా ప్రయాణం, విజయాలు అన్నింటిని పొందుపరచనున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఫ్లోరెన్స్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని పక్కన పెట్టి ప్రశాంతమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఫలితాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు,కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి ఉన్నతమైన పేరు తీసుకొచ్చే విధంగా పదవతరగతి పరీక్షలు వ్రాయడానికి సిద్ధం కావాలన్నారు.విద్యార్థి స్థాయి నుంచే ఎంచుకున్న రంగంలో విజయం సాధించేవరకు కృషి, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. పదవతరగతి ఫలితాలు ఉన్నత విద్య, విధానానికి మార్గం లాంటివన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపొందుతుందని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, దేశం, సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యం ఏర్పరుచుకొని ఆ దిశగా ప్రయత్నాలు సాగించాలని ఉపాధ్యాయులు వారికి పూర్తి సహకారం అందించాలని అన్నారు. ర్యాంకులు, మార్కులు కొలమానం కాకుండా సబ్జెక్టుల వారిగా విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు.ప్రత్యేక తరగతులకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు నెల వారి పరీక్షలు నిర్వహించడం, సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. పదవతరగతి విధ్యార్థులను పలు సామర్థ్యాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విధ్యార్థులకు పలు సూచనలు చేసారు. ఉన్నతి బేస్ లైన్,మిడ్ టెస్ట్ పేపర్లను పరిశీలించారు.విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రస్తుతం అంటు రోగాలు ప్రబలుతున్నందున విద్యార్థులు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు .ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ మాట్లాడుతూ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అకడమిక్ పరంగానే కాకుండా వివిధ రకాల సహపాఠ్య కార్యక్రమాలలో రాష్ట్రంలోనే ఉత్తమ పాఠశాలగా గుర్తించబడినదని, ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపుతున్నారని ,విద్యార్థులను ఇప్పటినుండే పదో తరగతి పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ ను కలిసిన టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా నాయకులు



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలోఎంజీఎం ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రి పేదలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని,ఇందులో భాగంగా ఉద్యోగులుగా మా వంతు తోడ్పాటును అందిస్తామని,ఎంజీఎం ఆసుపత్రి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని మనమందరం కలిసికట్టుగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ఉపాధ్యక్షులు దుర్గారావు వెలిశాల రాజు, గద్దలరాజు,సంయుక్త కార్యదర్శి వంగ రవీందర్ జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు, నాగిరెడ్డి,బండారి రవికుమార్, శ్రీనివాస్, యాదగిరి, స్వరూప, సత్యనారాయణ, శైలజ, శ్రీధర్, సునీత, బిక్షపతి,గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో ట్రస్మా రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం























### -బడ్జెట్ స్కూల్స్ కి బరోసా ఇచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**తరంగాలు కుత్బుల్లాపూర్**

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా ) రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, పెద్దపల్లి వికలాంగుల కో ఆపరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కేజీ టు పీజీ కన్వీనర్ మువ్వ శ్రీనివాస్, టిపి జే ఏం ఏ వీరారెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ఈ సందర్బంగా మంత్రి సమక్షంలో ట్రస్మా ముఖ్య సలహాదారుడిగా యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఐ వి రమణారావు, కోశాధికారిగా ఎస్. జయసింహా గౌడ్, ఉపాధ్యక్షురాలుగా ఆల్వాల్ వనజ అశోక్ లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంఘం ఇంత బలంగా ఉన్నదంటేనే తమకు సమస్యలు ఉన్నట్లు అర్థం అవుతుందని, మీ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బడ్జెట్ స్కూల్స్ కి బరోసానిచ్చారు. ట్రస్మా పుట్టింది ఖమ్మంలో అని గర్వంగా చెప్పుకుంటున్నానని, అందుకోసం ట్రస్మా కు వెన్ను దన్నుగా ఉండటం నా భాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కు చెందిన దివంగత ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తదనంతరం కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రయివేటు పాఠశాల సమస్యలు తనకు తెలుసునని తాను ఎల్లప్పుడూ ప్రయివేటు పాఠశాల యాజమాన్యలకు అండగా ఉంటానన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రాస్మా రాష్ట్ర కమిటీతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన ట్రస్మా పిఎస్టీ లు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకత్వం భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి




**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 8, (తరంగాలు)**

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని వర్సటైల్ స్కూల్లో పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 15 నుండి ఫిబ్రవరి 14, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు...ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ లైజన్ ఆఫీసర్ వేతనం దేవస్థానం నిధుల నుంచి మంజూరుపై పునరాలోచన చేయాలి

### -రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమీషనర్ లకు వినతి పత్రం సమర్పణ

**ఆలేరు ఆర్సీ, జనవరి 08(తరంగాలు) :**

రాష్ట్ర ప్రభుత్వం తరపున కాంట్రాక్ట్ ప్రాతిపదికన టీటీడీ ఆఫీసర్ ఆన్- స్పెషల్ డ్యూటీ (లైజన్ ఆఫర్) గా నియమించిన సి గణేష్ కుమార్ కు ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన నిధుల వేతనం ఇవ్వడం పట్ల పునరాలోచన చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యకుడు కర్రె వెంకటయ్య కోరారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, బొగ్గులకుంటలోని కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్ లను వేరు వేరుగా కలసి వినతి పత్రం సమర్పించారు. టీటీడీ లైజన్ ఆఫీసర్ కు 2 సంవత్సరాల వరకు ప్రతి నెల రూ. లక్ష ఇవ్వాలని లేఖ నెం: ఎ2/3132/2014 గతేడాది డిసెంబర్ 19న అర్డర్ వచ్చిందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానము నుండి జీతం ఇవ్వాలని దేవాదాయ శాఖ కమీషనర్ నుండి ఇచ్చిన ఆర్డర్ కాఫీని వెంటనే ఉపసహరించుకొవాలని కోరారు. గత 70 ఏళ్లలో అధికారంలో ఉన్న టిడిపి & కాంగ్రెస్ పార్టీలు యాదగిరిగుట్ట దేవస్థాన ఆదాయానికి గండి కోట్టారని, ఆలయ అభివృద్ధికి ఏనాడు రెండు పార్టీలు ఆలోచన చేయలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత తొలిసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ యాదగిరిగుట్ట ఆలయానికి రూ.1200 కోట్లు ప్రభుత్వం నుంచి ఖర్చు చేశారన్నారు. 10 యేండ్లలో ఆలయాని అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఉన్న అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టకుండా స్వామివారి ఆలయ నిధులను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను ప్రక్కదారి పట్టిచడం నిలుపుదల చేసి, స్థానిక భక్తులచే సమావేశం ఏర్పాటు చేసి, అభివృద్ధి కమిటి వేసి, అభివృద్ధి చేయాలన్నారు. 125 కేజీల బంగారంతో విమానగోపురాన్ని స్వర్ణ మయం చేయాలని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించారని ఇందుకు విరాళాలు సేకరించాలని 2022, ఫిబ్రవరి 11వ తేదీన కీలక ప్రకటన చేశారని అన్నారు. ఇందుకు ప్రజలకు భాగస్వామ్యం చేయాలని సంకల్పించారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం



ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. కేవలం 60 కేజీలకు కుదించడంతోపాటు దేవస్థాన హుండి నుంచి బంగారం సేకరించడం సరైంది కాదన్నారు. గతంలో దేవస్థాననిధుల నుంచి 50 లక్షలు కొండగట్టు ఆలయ అభివృద్ధికి కేటాయిస్తే ప్రతిపక్షం రాద్ధాంతం చేయడంతో ఆ జీవోను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రద్దు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్,చోల్లేరు మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బిసి విభాగం మండల అధ్యక్షుడు కవిడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# మతోన్మాద దాడులను వ్యతిరేకించండి

**-మంద సంపత్ కే వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**




**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు**
దేశంలో,రాష్ట్రాలలో దళితులపై ఏదో ఒక చోట,ఏదో రకమైన వివక్షత దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.హనుమకొండ జిల్లా రాంనగర్ జిల్లా కార్యాలయంలో కె వి పి స్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ...మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీలు,ఎస్టీలు దళితులు వెనుకబడిన తరగతుల పై అత్యాచారాలు దాడులు కుల బహిష్కరణలు మతోన్మాద దాడులు పెరుగుతూనే ఉన్నాయి వెనుకబడిన తరగతుల అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం అని చెప్పుకుంటున్న అంబేద్కర్ దేశ దిక్సూచి అందరి వాడని మోడీ చెప్తున్న మాటలు అసత్యాలుగా దేశ ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. స్వయంగా మంత్రివర్గంలో ఉన్న అమీషా పార్లమెంట్లో ప్రస్తావించిన మాటలే ఉదాహరణలు అని భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాప్రతినిధుల వ్యవస్థలో దేశానికి మొట్టమొదటి భారతీయ పౌరుడిగా భారతీయ పౌరుల హక్కులని ప్రాథమిక విధులని రాజ్యాంగబద్ధంగా కాపాడాల్సిన బాధ్యత గల ప్రధానమంత్రిగా ఉన్న మోడీ రాష్ట్రాలలో అనేక రకాల కులాల,పేరుతో మతాల పేరుతో,ప్రాంతాల పేరుతో ,ప్రజలపై నిరంతరం గొడవలు సృష్టిస్తూ దాడులు, దౌర్జన్యాలు,హత్యల అని ప్రోత్సహిస్తూ భారతదేశంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తానని చెప్పగానే చెబుతున్నట్టుగా మనుధర్మశాస్త్రమే భారతదేశానికి దిక్సూచి అనే విధంగా ఒకే దేశం,ఒకే పన్ను,జమిలి ఎన్నికల పేరుతో జీఎస్టీ ల పేరుతో ప్రజలపై అనేక భారాలు మోపుతూ సంపన్నులకి రాయితీలు ఇస్తూ దేశంలో ఉన్న వెనుకబడిన తరగతులకు ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతులని క్షీణించే విధంగా పరిపాలన చేస్తున్నారన్నారు.దీనికి నిదర్శనం దళితులపై జరుగుతున్న అత్యాచారాలు,దాడులు,దళితుల ఆర్థిక పునాది లేని ప్రాంతాలలో మత కొట్లాటలు, కూలకొట్లాటలు ప్రాంతీయ తత్వ విభేదాలని తీసుకొస్తూ కాలాన్ని వెల్లబుస్తూ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని దేశంలో ప్రతి సంస్థలో ప్రతి ప్రాంతంలో క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడం దేశ ప్రజలు గమనిస్తున్నారని భవిష్యత్తులో భారత రాజ్యాంగంలో ఉన్న ప్రాథమిక హక్కులను కాపాడుకోవాలి అని విద్యావంతులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, కవులు ,కళాకారులు రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలో ప్రధానోపాధ్యాయుడిపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించే విధంగా నిందితులపై కేసు నమోదు అయ్యేంతవరకు ఆందోళనల పోరాటాలని ఉధృతం చేయాలని చేయడంతో పాటు రాజ్యాంగం కల్పించిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులని నమోదు చేసే దాంట్లో జాప్యం లేకుండా తగు చర్యలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆయన డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కే వి పి ఎస్ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు మంద మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,కే వి పి ఎస్ వ్యవస్థాపక నాయకులు కారు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆజం జాహి మిల్లు భూములపై జ్యూడిషల్ ఎంక్వయిరీ జరపాలి

**-ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ**
**-తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
వరంగల్ జిల్లా కలెక్టర్ కు వరంగల్ ఆజం జాహి మిల్లు భూముల విషయమై జ్యూడిషల్ ఎంక్వయిరీ జరపాలని కోరుతూ మెమోరండం ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ...ఆజం జాహి మిల్లు కార్మిక భవనాన్ని కూల్చి స్థానిక వస్త్ర వ్యాపారి వ్యాపార భవన సముదాయాన్ని నిర్మించడానికి మరొకసారి ప్రయత్నం వరంగల్ నగర వాసులను విస్మయానికి గురిచేసిందని తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. పదివేల మంది కార్మికులకు ఉపాధి ఆదాయాలను కల్పించిన వరంగల్ పట్టణానికి ప్రతిష్టాత్మకమైన మీల్లును మూసివేయడమే కాకుండా భూములను అమ్మి వేయడం చివరికి కార్మికుల భవన భూమిని కూడా అన్యాక్రాంతం కావడం వరంగల్ నగర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నని వరంగల్ నగర పౌర సమాజం పక్షాన సీనియర్ సిటిజన్స్ మేధావులు అడ్వకేట్స్ ప్రజాసంఘాల ప్రతినిధులు వరంగల్ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ,ప్రజల భూములు అన్యాక్రాంతం కావడం కబ్జాకు గురి చేయడం నిరంతరాయంగా కొనసాగడం వరంగల్ ప్రజలను మరింత ఆందోళనకు గురి చేస్తున్నదని పౌర సమాజం ఆందోళన చెందుతున్నది.ఇప్పటికైనా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ భూములను కాపాడడానికి ముఖ్యంగా ఆజం జాహి మిల్లు మొత్తం భూములను గురించిన సమగ్ర సర్వే చేసి వివిధ సంస్థలకు అమ్మిన భూములు పొగ మిగిలిన భూముల వివరాలు వరంగల్ నగర ప్రజల ముందు పెట్టాలని కోరుతున్నారు. ర్యాంకీ,కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, హౌసింగ్ బోర్డు,ఇతర సంస్థలు ఎంత భూమిని కొనుగోలు చేశాయి, ఇంకా మిగిలిన భూమి ఎవరి ఆధీనంలో ఉన్నది ప్రజాస్వామ్యంలో ప్రజలకు తెలవవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రిని కోరడం జరిగింది. వరంగల్ తూర్పు నగరం ప్రజల అభివృద్ధికి అజం జాహి మిగులు భూములు ఎంతో ఉపయోగపడతాయని వరంగల్ సివిల్ సొసైటీ భావిస్తున్నదని ముఖ్యమంత్రికి సమర్పించిన మెమోరండంలో విన్నవించడం జరిగింది. కార్మిక భవనానికి సంబంధించిన భూమి ఇతరులకు అక్రమంగా చెందడంలో సహకరించిన అధికారులు, అనధికారుల వివరాలు బయట పెట్టవలసిందిగా వరంగల్ ప్రజలు, నగర సివిల్ సొసైటీ కోరుతున్నది. వరంగల్ తూర్పు నగరంలో ఇప్పటికే ప్రజా ఉపయోగం కొరకు భూమి కొరతగా ఉన్న సందర్భంలో ఆజం జాహీ మిల్లు మిగులు భూములనైన కార్మిక సమాజానికి,ప్రజలకు దక్కే విధంగా ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు కాపాడవలసిందిగా కోరుతున్నారు. అదేవిధంగా ఆజం జాహి కార్మిక భవన భూమిని మిల్లు స్మారక భవనాన్ని నిర్మించవలసిన కనీస బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉందని సివిల్ సొసైటీ సభ్యులు ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కు మెమోరండం సమర్పించి సంబంధిత విషయాల గురించి మాట్లాడిన వారిలో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ , పుల్లూరు సుధాకర్,సోమ రామమూర్తి,వీరమల్ల బాబురావు, కొండ్రెడ్డి మల్లారెడ్డి,పెండ్లి ఉపేందర్ రెడ్డి,మహమ్మద్ బాసు,చందుపట్ల శ్రీలత రెడ్డి,సోమిడి శ్రీనివాస్,జెండా అంబయ్య ఉన్నారు. ఆజం జాహీ మిల్లు కార్మికుల భవనానికి సంబంధించిన భూమిని కాపాడాలని మిగులు భూములను రక్షించాలని వరంగల్ జిల్లా మంత్రులకు ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు కూడా ఈ వినతి పత్రాలను సమర్పిస్తున్నట్లు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఒక ప్రకటనలో పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్, 08జనవరి,తరంగాలు :**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఇండ్లులేని వారిని, అత్యంత నిరుపేదలకు గుర్తించి, వార్డ్, గ్రామ సభలో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెండింగ్ లో ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని పిలిపించి వివరాలు సేకరించి సర్వే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని దూపకుంట, పైడిపల్లి రాయపర్తి, తిమ్మాపూర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయుటకు గాను నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి రెండో తారీఖున ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థి యువజన మహా గర్జన.



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 8 (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని గత పందికొండు సంవత్సరాలుగా విద్యార్థులు యువకులు మేధావులతో మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం నడుస్తుందని వారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘము కమిషన్ ఎస్సీ ఉద్యోగుల రిపోర్టు తెప్పించుకొని వీలైనంత త్వరలో వర్గీకరణ చేసి మాదిగలకు అండగా ఉంటానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు మాదిగ జనాభా పెరిగినందున జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని వారన్నారు ఉస్మానియా యూనివర్సిటీలో ఫిబ్రవరి రెండో తారీఖున మాదిగ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో యువ గర్జన సభను విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు మొలకల నరేష్ దర్శనం రామకృష్ణ ఇనుగుర్తి సుధాకర్ పోలెపాక వెంకన్న తిప్పర్తి శ్రీధర్ కాంపాటి ఉప్పలయ్య మందుల రఘు మట్టి కార్తీక్ తాళ్ల పెల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## సాయి కళ్యాణ్ జువెల్లర్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.



**చెన్నారావుపేట తరంగాలు జనవరి 08**
చెన్నారావుపేట మండల కేంద్రం పాత మొగ్దుం పురం గ్రామంలో సాయి కళ్యాణ్ జువెల్లర్స్ బంగారం నగల షాపు నూతన క్యాలెండర్ ని ఈ రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ నగల వ్యాపారి రాయపురి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు ననుమాస వీరస్వామి తాల్లపెల్లి నర్సయ్య గౌడ్ పులిశెరు రాజేందర్ నాయకులు బొంత శ్రీను కుండే కుమారస్వామి పోలేపెల్లి భిక్షపతి ననుమస కరుణాకర్ షేక్ కయాజ్ వెంకటేష్ రాయపురం సమ్మయ్య చేవ్వ వెంకన్న జోరు వీరయ్య గౌడ్ రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

**జీఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ల రాజు**



**ఐనవోలు,08జనవరి, తరంగాలు :**
ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతురాలి కుటుంబానికి గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ల చిన్న రాజు యాదవ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఐనవోలు మండల కేంద్రానికి చెందిన కత్తుల నాగలక్ష్మి ఇటీవల అకాల మరణం చెందగా బుధవారం ఏర్పాటు చేసిన దశదినకర్మకు గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ల చిన్న రాజు హాజరై యాదవ్ నాగలక్ష్మి కూతురును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల కింద అకాల మరణం చెందగా ఆమె కూతురును అంజలి పసిగుడ్డుగా ఉన్న సమయంలో ఇంటికి తీసుకువచ్చి నాగలక్ష్మి అన్ని రకాలుగా బాగోగులు చూసుకుందని తెలిపారు.నేడు ఆమె కూడా మరణించడంతో అంజలి అనాధగా మారిపోయిందన్న విషయం తెలుసుకొని చలించి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు కత్తుల బిక్షపతి,వీరస్వామి,కుల పెద్దలు నక్క కొమురయ్య,సంగం శ్రీనివాస్,నరిగ రాజేష్, కత్తుల రాజమల్లు,నల్లబెట్ల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలసి పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి**



హన్మకొండ ప్రతినిధి/తరంగాలు

హైదరాబాద్ బంజారాహిల్స్ నందినగర్ లో ఎంఎల్ఏ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను వారి నివాసం లో కలసి పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి,అనంతరం కేటీఆర్ ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేయాలని సామాన్యులకి అండగా ఉండాలని సూచించినట్టు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు తెలంగాణ లో రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేయలని కోరినట్టు తెలిపారు అలాగే కాంగ్రెస్ అరాచక పాలన ను ప్రజలు కోరుకోవడం లేదని అన్నారు.కేసీఆర్ పదేండ్ల పాటు చేసిన సంక్షేమాన్ని గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. పార్టీ కి అండగా ఉన్న వారికీ భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తానని హామి ఇచ్చినట్టు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. వారి వెంట చిర్ర సుమన్, రవీందర్ , తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోడిపాక గణేష్ కుమార్





హన్మకొండ ప్రతినిధి/తరంగాలు

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు & ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు & హన్మకొండ జిల్లా సగర యువజన సంఘం అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్

# ప్రజా పాలన కాదిది... ప్రతీకార పాపాల పాలన





**-కాంగ్రెస్ చేసింది మోసాలు తప్ప మంచి కాదు**
**-ప్రభుత్వంపై అన్ని వర్గాల అసంతృప్తి**
**-హామీలు ఇచ్చి అమలు మరిచిన కాంగ్రెస్**
**-6 గ్యారంటీలు గయబ్ అయ్యాయి**
**-420 హామీలు వట్టి మాటలే అని రుజువైంది**
**-అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు**
**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదు**
**-ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు**
**-మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

హన్మకొండ ప్రతినిధి/తరంగాలు

కాంగ్రెస్ ఏడాది పాలనలో విధ్వంసం,పోలీసుల పాలన సాగుతోంది,ప్రజా పాలన కాదు ప్రతీకార పాలన నడుస్తోంది మహిళలు ఉద్యమ భాగంలో ముందు భాగంలో నిలిచారు.బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. యువత పతంగులను ఎగరవేశారు.కాగా కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా బెలూన్లను ఎగరవేసి పార్టీ శ్రేణులు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...హామీలు ఇచ్చి అమలు మరిచిన కాంగ్రెస్,6 గ్యారంటీలు గయబ్ అయ్యాయి,420 హామీలు వట్టి మాటలే అని రుజువైంది.కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగింది.కాంగ్రెస్ ఏడాది పాలనలో విధ్వంసం,పోలీసుల పాలన సాగుతోంది.ప్రజా పాలన కాదు ప్రతీకార పాలన నడుస్తోంది,మహిళలు ఉద్యమ భాగంలో ముందు భాగంలో నిలిచారు.ఉద్యమానికి అండగా ఉన్న మహిళల అభివృద్ధి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ అమలు చేశారు.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్,ఒంటరి మహిళలకు పెన్షన్, వితంతువులకు పెన్షన్‌లు, వడ్డీ లేని రుణాలు,కేసీఆర్ కిట్, న్యూట్రీషియన్ కిట్స్,104 వాహన సౌకర్యం,బీడీ కార్మికులకు పెన్షన్ సహా పదుల సంఖ్యలో మహిళల కోసం పతకాలు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప మహిళల కోసం చేసిందేమిటని ప్రశ్నించారు.కాంగ్రెస్ చేసింది మోసాలు తప్ప మంచి కాదని,ప్రతి పక్ష పార్టీగా బీఆర్ఎస్ పోరాడుతోంది,మా నాయకులు ప్రజల పక్షాన పోరాడుతున్నామని,పోరాడుతున్న మాపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఈ రోజు రాహుల్, రేవంత్ రైతు డిక్లరేషన్ బోగస్ డిక్లరేషన్ అయ్యింది,నాడు వరంగల్ వేదికగా కాంగ్రెస్ మాట... అబద్ధాల ఆటలా మారిందన్నారు.రైతులకు గ్యారంటీ లేని రాహుల్ గ్యారంటీ,పంటలకు నీళ్లు కట్, వ్యవసాయానికి పవర్ కట్ వడ్లకు బోనస్ కట్,సగం మంది రైతులకు రుణమాఫీ కట్ రైతులకు రైతుబంధు కట్,కౌలు రైతులకు భరోసా కట్ ఆడబిడ్డలకు స్కూటీలు కట్, పెళ్లి కూతుర్లకు తులం బంగారం కట్ తెలంగాణ మహిళలకు 2500 నగదు పంపిణీ కట్ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు కట్, అవ్వ, తాతలకు పింఛన్ కట విద్యార్థులకు నగదు సాయం కట్,ప్రజా పాలన కాదిది... పాపాల పాలన,అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదు,ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు

**వినూత్న నిరసనలు...**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లాలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీ,పతంగుల ఎగరవేత,బెలూన్ల ఎగరవేత కార్యక్రమాలను నిర్వహించారు. అయితే గులాబీ శ్రేణులు పోటీల్లో వినూత్న శైలిని కనబరిచారు. మహిళలు ముగ్గులు వేశారు. అయితే ముగ్గులతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలేవని, అమలు ఎప్పుడని ప్రశ్నించారు, తులం బంగారం, స్కూటీలు,2500 ఎప్పుడిస్తారని ముగ్గులు వేసి మరీ ప్రశ్నించారు. రైతుల రైతుబంధు, రుణమాఫీపై కాంగ్రెస్ దోకాను ఎండగట్టారు,యువత మా ఉద్యోగాలేవని రాసి మరి నిరసన తెలిపాయి

**గాలి పటం... కేటీఆర్‌పై ప్రేమ...**

కాగా బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువత గాలి పటాలను ఎగరవేస్తూ... వి లవ్ కేటీఆర్,వి ఆర్ విత్ కేటీఆర్ అని రాసిన గాలి పటాలను ఎగరవేశారు.అంతే కాకుండా 6 గ్యారంటీలు,420 హామీల అమలుపై ప్రశ్నలు వేస్తూ రాసిన బెటూన్లను గాలిలో ఎగరవేశారు.

**విజేతలకు బహుమతుల ప్రదానం**

ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.విజేతలకు అభినందనలు తెలిపారు. కాగా పోటీలో 4వ డివిజన్‌కి చెందిన ఎం కల్పన మొదటి బహుమతి గెలుచుకున్నారు.కాగా రెండో, మూడో స్థానాల్లో 49వ డివిజన్‌కు చెందిన పీ పర్ణిక, 54వ డివిజన్‌కు చెందిన ఏ మానస నిలిచారు. కాగా విజేతలకు బహుమతులను ఆయన అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతాపూర్వకంగా బహుమతులను అందజేశారు.

**ఫార్ములా ఈ రేస్....**

భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగర ప్రతిష్టను పెంచారు.హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరం చేయడంలో భాగంగా ఐటీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు.ప్రపంచాన్ని హైదరాబాద్ వైపు చూసేలా చేశారు.అన్ని రంగాల్లో హైదరాబాద్ నగరాన్ని ముందు వరుసలో ఉంచారు.హైదరాబాద్ కీర్తిని పెంచే ప్రయత్నంలో ఫార్ములా ఈ రేస్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున నిర్వహించారు.ఈ రేస్ ద్వారా హైదరాబాద్ కు 700 కోట్ల లబ్ధి చేకూరింది.ప్రభుత్వ అకౌంట్ నుంచి నిర్వహణ సంస్థకు నగదు పంపిణీలో ఎక్కడా కేటీఆర్ జోక్యం లేనప్పుడు అవినీతి ఎలా అవుతుంది,ఇది కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరిత కేసు మాత్రమే,ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ పై కేసులు పెడుతున్నారు.గతంలో పలు అంశాల్లో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని అంటూ ప్రభుత్వంలోని మంత్రులు అనడం వారి కుట్రలకు నిదర్శనం.ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆపం,కేటీఆర్ కి అండగా బీఆర్ఎస్ శ్రేణులు ఉద్యమిస్తాయి అని దాస్యం తెలిపారు.

# రైతుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో 25 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు**
**-రైతు బీమా క్లెయిమ్ లు సకాలంలో పూర్తి చేయాలి**
**-ఎరువుల కొరత ఎక్కడ రాకుండా చర్యలు తీసుకోవాలి**
**-సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

జిల్లాలోని రైతుల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు,రైతు భీమా,ఎరువుల లభ్యత,క్రాప్ బుకింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ప్రతి క్లస్టర్ పరిధిలో రైతు భీమా క్రింద వచ్చిన క్లెయిమ్, ఎల్.ఐ.సి. కు సమర్పించిన క్లెయిమ్,చెల్లింపులు ఆలస్యానికి కారణాలు,వాటిని ఎలా సరి చేస్తారు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రైతు బీమా క్రింద 420 దరఖాస్తులు వస్తే వ్యవసాయ శాఖ నుంచి 347 దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించడం జరిగిందని,311 రైతు కుటుంబాలకు సహాయం క్లెయిమ్ సొమ్ము అందిందని, 36 పురోగతిలో ఉన్నాయని అన్నారు.జిల్లాలో 73 రైతు బీమా దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించకపోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్ లతో సమన్వయం చేసుకుంటూ డెత్ సర్టిఫికెట్ లు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.రైతు మరణించిన సమయంలో దుఖంతో ఉండే రైతు కుటుంబాన్ని కొంత ఆదుకునే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తుందని,నిర్ణిత సమయంలో రైతులకు తప్పనిసరిగా చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.వ్యవసాయ అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని,రైతులు అందించిన దరఖాస్తులలో ఏవైనా డాక్యుమెంట్ లేకపోతే మనమే వాటిని సమకూర్చే మార్గం తెలియజేయాలని కలెక్టర్ అన్నారు.ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో క్లస్టర్ లలో పెండింగ్ రైతు భీమా దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి వచ్చే సమావేశం నాటికి పెండింగ్ ఉండకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పని చేయాలని, రైతులతో సంబంధాలు పెంచుకోవాలని అన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు పనితీరు మెరుగుపరిచేందుకు మండల వ్యవసాయ అధికారులు సహకారం అందించాలని అన్నారు.క్రాప్ బుకింగ్ సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు.రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని,అవసరమైన చోట అధికంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని,ఎక్కడా ఎరువుల కొరత లేదని,ఎక్కడైనా తప్పుడు ప్రచారాలు వస్తే వెంటనే దానిని ఖండిస్తూ సంబంధిత అధికారులు వివరణ జారీ చేయాలని అన్నారు.జిల్లాలోని పెద్ద రైతులను,స్థానిక నాయకుల ను గుర్తించి వారికి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తూ ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని అన్నారు.గత సమావేశంలో ప్రతి క్లస్టర్ కు 10 ఎకరాల ఆయిల్ పామ్ సాగు డిడి కట్టించాలని లక్ష్యం నిర్దేశించామని,దాని ప్రగతిపై కలెక్టర్ చర్చించారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తదుపరి సమావేశం నాటికి క్లస్టర్ పరిధిలో నూతనంగా 25 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా డీడీలు కట్టించుకోవాలని కలెక్టర్



తెలిపారు.ప్రస్తుతం మిర్చి ధరలు తగ్గిన నేపథ్యంలో ఆ పంట స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని,ఆయిల్ పామ్ పంట సాగు వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు.మన జిల్లాలో చేపట్టిన క్రాప్ బుకింగ్,రైతు బీమా,ఆయిల్ పామ్ పంట సాగు బుకింగ్ పక్కగా జరగాలని అన్నారు. జనవరి నెలలో మన జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాలలో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రస్తుత సీజన్ లో సన్న రకం వడ్లకు బోనస్ విజయవంతంగా అందించేందుకు కృషి చేసిన వ్యవసాయ విస్తరణ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ సీజన్ లో పక్కాగా దాన్యం కొనుగోలు జరిగిందని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సిబ్బందిపై ఉన్న నమ్మకంతోనే కొత్త కొత్త కార్యక్రమాలు చేస్తూ రైతుల జీవన పరిస్థితులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని



అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి.మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారులు,హార్టికల్చర్ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సానిటరీ,నాప్కిన్స్ వితరణ




**జఫర్గఢ్ ప్రతినిధి,జనవరి 08,(తరంగాలు ):** మండలం లోని క్లబ్ తమ్మడపల్లి(జి) గ్రామ ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సమావేశానికి లయన్స్ క్లబ్ శివునిపల్లి అధ్యక్షుడు మహమ్మద్ దస్తగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి చార్టర్ అధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వరంలో వేలాది క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అదే కోవలో శివునిపల్లి క్లబ్ కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నదన్నారు.ఇదే క్రమంలో విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన కల్పించడం ఒక బాధ్యతగా భావించి ఈ పాఠశాల బాలికలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అధ్యక్షుడు దస్తగిరి మాట్లాడుతూ మా క్లబ్ జఫర్గఢ్ మండలంలో గత ఏడాది ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇదే క్రమంలో ఈ పాఠశాల బాలికలకు వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత గురించిఅవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులు అందరికీ బిస్కెట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే.సీతారామయ్య, లయన్స్ క్లబ్ శివునిపల్లి చార్టర్ కోశాధికారి పిట్టల మహేందర్,ఉపాధ్యాయులుఆరోగ్య రెడ్డి,అంచూరి సురేష్, రవీందర్ రెడ్డి, శ్రీనాథ్, ఉమామహేశ్వరి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయ నిది చెక్కు అంద చేత



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 08(తరంగాలు) :** మాజీ ఉప ముఖ్య మంత్రివర్యులు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధి కోసం కొరకు నిధుల మంజూరు చేయాలనీ కోరడం జరిగింది. అలాగే అనారోగ్యం తో బాధపడుతున్న వారి కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్ 23, 000 వేలరూపాయలు మడూరు కుమారస్వామి కి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఎంపీటీసీలో ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సుధీర్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షుడు ఎడ్ల అనిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎడ్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం మున్నేరు పక్కన ఏర్పాటు చేసిన రోడ్డును వెడల్పు పెంచాలి





**-సింగిల్ రోడ్డు వల్ల ప్రమాదాలు తో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**
**-తక్షణమే డబల్ రోడ్డు ఏర్పాటు చేయాలి**
**-సిపిఎం యర్రా శ్రీకాంత్,వై.విక్రం డిమాండ్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** త్రీ టౌన్బీఖమ్మం కాల్వడ్డు మున్నేరు 100 ఏళ్ళు దాటిపోవడంతో ఆ బ్రిడ్జి మీద రాకపోకలు నిలిపివేశారు. ప్రత్యామ్నాయంగా పక్కన ఏర్పాటు చేసిన రోడ్డు ను వెడల్పు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ,సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు సిపిఎం బృందం ఏర్పాటుచేసిన రోడ్డుని పరిశీలన చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం కాల్వడ్డు,నాయుడుపేట మధ్యలో ఉన్న మున్నేటి బ్రిడ్జి రాకపోకలు నిలిపివేశారని ప్రత్యామ్నాయంగా మున్నేరులో చిన్నపాటి రోడ్డు ఏర్పాటు చేసి ఆ రోడ్డు ద్వారానే రాకపోకలు నడిపిస్తున్నారని వారి సందర్భంగా తెలిపారు.ఈ రోడ్డు ద్వారా రోజుకి లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని ఈ రోడ్డు సింగిల్ రోడ్డు చిన్నగా ఉండటం వలన రావటం పోవటం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు మా ప్రతినిధి బృందం రోడ్డు పరిశీలన చేస్తున్న టైంలో పది మోటార్ వెహికల్ లో నుంచి జారీ కింద పడిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు ఆ జారి పడిన సమయంలో మా సిపిఎం పార్టీ బృందం టాపిక్ అంతరాయం కలగకుండా సూచనలు చేశామని అప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయించామని వారు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సింగిల్ రోడ్డును డబల్ రోడ్డుగా అదేవిధంగా రోడ్డుపైన లైటింగ్ 24 గంటల పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు.లేనియెడల ఇక్కడ మరిన్ని ప్రమాదాలు జరిగి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు ఆరోపించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు సిపిఎం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జనేపల్లి శ్రీనివాసరావు,సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు,సిపిఎం పార్టీ త్రీ టౌన్ నాయకులు రంగు హనుమంతచారి వేల్పుల నాగేశ్వరరావు,ద పోతురాజు జార్జి,గబ్బెటి పుల్లయ్య, సారంగి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామం పెండింగ్ పనులు పూర్తి చేయాలి.



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 8 ( తరంగాలు )** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ సందర్శించి వైకుంఠధామంలో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్ ఉపేందర్ డౌలాగర్ శంకర్ అంబాల శివకుమార్ స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యువత రాజకీయాల్లోకి రావడం ఈ దేశానికి ఎంతో అవసరం

**యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమానికి ఎంపికైన జక్కి శ్రీకాంత్**



**వర్ధన్నపేట,08జనవరి,తరంగాలు :** యువ నాయకుల (యంగ్ లీడర్స్ డైలాగ్ 2025) కార్యక్రమానికి జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం నుండి తనను ఆహ్వానించినట్లు శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ను కేంద్ర ప్రభుత్వం ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించే వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి జక్కి శ్రీకాంత్ ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు (ఐఏఎస్) తెలిపారు.ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ కు కేంద్రం నుండి వచ్చిన ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులో తన కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన యువజన ఉత్సవాలు 2025 లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని యువకులు రాజకీయాల్లోకి రావాలనే ఆకాంక్షతో ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి తనను ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేశారు.యువత రాజకీయాల్లోకి రావడం ఈ దేశానికి ఎంతో అవసరమని అన్నారు.

# ఆన్ లైన్ మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అనుమానాస్పద మెసేజులు, లింకులను ఓపెన్ చేయొద్దు**
**-అపరిచితులకు ఓటీపీ నంబర్లు తెలపకుండా జాగ్రత్తలు పాటించాలి**
**-ఆన్ లైన్ మోసాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలి**
**-వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య**





**వర్ధన్నపేట,08జనవరి,తరంగాలు :** టెక్నాలజీని వినియోగించుకొని కొంతమంది ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతున్నారని,అలాంటి నమ్మదగని వ్యక్తులను నుండి ఫోన్ కాల్స్,మెసేజులకు స్పందించకుండా, ఆన్ లైన్ మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు.బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గత కొంతకాలంగా సమాజంలో పెట్రేగిపోతున్న సైబర్ నేరాలపై వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య నేత్రుత్వంలో పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ ఆన్ లైన్ మెసేజులను నమ్మకూడదని, ఫోనులలో వచ్చే ఓటీపీలు ఎవ్వరికి తెలపకూడదని అదేవిదంగా చేరవేయకూడదని అన్నారు.అందులో భాగంగా ప్రతినెల మొదటి బుధవారం సైబర్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ఆన్ మోసాలను అరికట్టాలని పోలీస్ శాఖ భావిస్తుందన్నారు. విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని,సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అందులో వచ్చే అనుమానాస్పద మెసేజులను ఓపెన్ చేయకుండా, వారు పంపించే ఓటీపీలను ఎవరితో షేర్ చేయకూడదు అన్నారు. మనసుని మనకు అనుగుణంగా మలుచుకుని ఎలాంటి చెడు అలవాట్లను అలవర్చుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.సి క్యాడర్ అధికారి, ఎస్సై లు భుక్య చందర్, రాజు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనావాసాల్లో ఏర్పాటు చేసినస్మశానవాటికనుతొలగించాలి

-ఏసీపీ,మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

-మహిళలు,పిల్లలు భయభ్రాంతులకు గురౌతున్నారు

-ఆందోళన వ్యక్తం చేస్తున్న రెండవ వార్డు ప్రజలు





**వర్ధన్నపేట,08జనవరి,తరంగాలు :** జనావాసాల్లో ఏర్పాటు చేసిన స్మశానవాటికను తొలగించాలని కాలనీవాసులు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. వర్ధన్నపేట పట్టణంలోని రెండవ వార్డులో ఫుస్కోస్ స్కూల్ సమీపంలో ఉన్న చర్చికి చెందిన ఫాథర్ స్కూల్ పక్కనే స్మశాన వాటికను ఏర్పాటు చేసి కాలనీవాసులను భయాందోళనకు గురి చేస్తున్నారని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో,ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ అంబటి నర్సయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, కాలనీవాసులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కొత్తగా స్కూల్ ఆవరణలోని చర్చి ప్రాంగణంలో జనావాసాల మధ్య స్మశాన వాటికను ఏర్పాటు చేశారని తెలిపారు.కాలనీ వాసులు గతంలోనే చర్చి ఫాదర్ కలిసి స్మశాన వాటిక విషమై అడుగగా ఇకముందు నుండి ఇక్కడ శవాలను చెప్పారని,మళ్ళీ ఇప్పుడు మరో శవాన్ని తెచ్చి పూడ్చారని అన్నారు.ఈ చర్యల వల్ల కాలనీలో మహిళలు, పిల్లలు భయాందోళనలకు గురి అవుతున్నారని,జానావాసాల్లో స్మశానం ఏర్పాటు చేయడం తీవ్ర ఇబ్బందిగా మారిందని అన్నారు. అధికారులు విచారణ జరిపి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన స్మశాన వాటికను వెంటనే తొలగించి వారు మళ్ళీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు తగిన చొరవ చూపి వారిపై చర్యలు తీసుకొని ఆ స్మశానవాటికను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మైస సురేష్ కుమార్, మహ్మద్ అఫ్సర్, మహ్మద్ అన్వర్, కర్ర శ్రీనివాస్ రెడ్డి,వడ్లకొండ ఎల్లగౌడ్, సమ్మెట సుదీర్ గౌడ్, అనిమిరెడ్డిసురేందర్ రెడ్డి రవిందర్ రావు,మేకల చేరాలు, మచ్చ యాకయ్య, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ







**వరంగల్, 08జనవరి, తరంగాలు :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అన్నారు. బుధవారం వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎల్లంబజార్ లోని ఇస్లామియా హైస్కూల్ లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదాస్సు లో ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి వివరిస్తూ విద్యార్థుల కుటుంబ సభ్యులు టూవీలర్ వాహనాలపై వెళుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లకూడదని, వెహికల్ సంబంధించి డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, మైనర్లు ఉంటే డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, డ్రైవింగ్ చేయడానికి లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాదకరంగా రాష్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని చెప్పారు. ఈ విషయాలు కూడా మీ పేరెంట్స్ తో డిస్కస్ చేయాలని హెల్మెట్ పెట్టుకుంటేనే స్కూల్ కి తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు విద్యార్థులు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సిఐతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రానా ఫీరుదొజ్, కరస్పాండెంట్ అంజాద్ అలీ, హెడ్ కానిస్టేబుల్ సర్దార్ అలీ, పోలీస్ కానిస్టేబుల్ రమేష్, ఆసిఫ్ లు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు





-ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి...

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్, 08జనవరి, తరంగాలు :** మధ్యాహ్న భోజన విషయంలో నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు.బుధవారం వరంగల్ రంగశాయిపేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలను అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాల గదులను, మధ్యాహ్న భోజనం షెడ్డును, మరుగుదొడ్లు ఉన్న ప్రాంతంలో నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించి అక్కడి అపరిశుభ్రతపై ప్రధానోపాధ్యాయులు శారదాబాయి ని మందలించారు. పాఠశాల పరిసరాలలో ఉండవలసిన పిల్లలు రోడ్లపై ఎందుకు కనిపిస్తున్నారని ఉపాధ్యాయులు ని ప్రశ్నించారు. పాఠశాల గేటును సమయానుసారం తెరువాలన్నారు.అనంతరం కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి బాక్స్ యొక్క తాళం డిఈఓ కంట్రోల్ లో ఉండవలసిందిగా సూచించారు. పిల్లలకు వారు తినే భోజనాలు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అందిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి నిర్ధారించుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం అంగన్వాడిలోని రికార్డులు పరిశీలించి పిల్లల వయసుకు తగిన వెయిట్ ఉండాలని అంగన్వాడి ఆయాను ఆదేశించారు.అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాల సందర్శించి పరిసర ప్రాంతాల్లో చెట్ల పొదల్లు లేకుండా శుభ్రంగా ఉండేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్, హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి నవీన్ ను ఆదేశించారు.ఈ సందర్భయలో ఆయా కళాశాల, డిగ్రీ కళాశాల, ఆయా స్కూలుయాజమాన్యం, టిజిఈడబ్ల్యుఐడీ ఈఈ జనార్దన్ రెడ్డి, డి ఇ రాజేందర్, ఏఈ అజీజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలి





వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా



**వరంగల్, 08జనవరి, తరంగాలు :** గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.వరంగల్ అబ్బని కుంట యాకుబ్ పురలోనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ను బుధవారం ఆమె తనిఖీ చేశారు. పాఠశాల గదులు, పరిసర ప్రాంతాలు, వంటగదులను, విరిగిన కిటికీలను పరిశీలించి అక్కడి అపరిశుభ్రమైన వాతావరణం చూసి అసహనం వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ ఆదేశించారు. డైనింగ్ హాలు పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి అను నిత్యం పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా కిచెన్ గార్డెన్ ప్లాన్ చేసినట్లయితే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించిన వాళుఅవుతామని స్కూల్ యజమానాన్ని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డ్రైనేజీకి మరమ్మతులు చేయించాలన్నారు. తాళం వేసి ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్దులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ మధు, తదితరులు స్కూల్ యాజమాన్యం ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

-చింత సాయినాథ్




**సంగారెడ్డి, 08జనవరి, తరంగాలు :** విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ అన్నారు.వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు మహ్మద్ శర్ఫోద్దీన్ అహ్మద్ పదవి విరమణ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింత సాయినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పదవి విరమణ చేసిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు మహ్మద్ శర్ఫోద్దీన్ అహ్మద్ ను చింత సాయినాథ్ శాలువాతో సన్మానించి,పూలమలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ విద్యాసాగర్, ఎంజీ అన్వార్, మసూద్ ,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు భేష్














**-మాదకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ బ్రాంచ్ ద్వారా సత్ ఫలితాలు**

**-డీజీ అభిలాష బిస్త్ ఐపియస్**

**సంగారెడ్డి, 08జనవరి, తరంగాలు :** వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని డీజీ అభిలాష బిస్త్ తనిఖీ చేశారు.సంగారెడ్డి,జనవరి 08, తరంగాలు:సిబ్బంది కొరత ఉన్నపట్టికి సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుందని డీజీ శ్రీమతి అభిలాష బిస్త్ ఐపియస్ అన్నారు.వార్షిక తనిఖీలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపియస్ ఆదేశానుసారం బుధవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని డీజీ అభిలాష బిస్త్ ఐపియస్ సందర్శించారు. ఈ సందర్భంగా డీజీ అభిలాష బిస్త్ ఐపియస్ కు పుష్ప గుచ్చం అందించి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ స్వాగతం పలికారు.అనంతరం డీజీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.పరేడ్ గ్రౌండ్ నందు సిబ్బంది పరేడ్, టర్న్ అవుట్ మరియు మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయం, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ 5S రికార్డ్ లను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో సెక్షన్ సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బంది సర్వీస్ బుక్ ఆన్లైన్/ ఆఫ్ లైన్ మెయింటెనెన్స్ సక్రమంగా ఉండాలని అన్నారు. పోలీస్ సిబ్బంది రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని అన్నారు.

అనంతరం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గత సంవత్సరంలో జరిగిన క్రైమ్స్, నేరాల నివృత్తికి జిల్లా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన ఎస్ -నాబ్,ట్రాఫిక్ రద్దీ నివారణకు తీసుకున్న చర్యల గురించి డీజీ కి వివరించారు. ఆనంతరం డీజీ అభిలాష బిస్త్ ఐపియస్ మాట్లాడుతూ.. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం మంచి ఫలితాలను తీసుకురాడం జరిగిందని, జిల్లా పోలీసుల పని తీరును అభినందించారు. గత సంవత్సరం భర్తీ అయిన పోలీసు కానిస్టేబుల్స్ తో సిబ్బంది జీరాట తీరిందని అన్నారు.మహిళా సిబ్బంది అన్నీ రకాల విధులను నిర్వహించడానికి సిద్దంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఏ ఒక్కరూ తప్పు చేసిన మొత్తం పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. సిబ్బంది హెల్త్ విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మల్టీ జోన్-II ఐజి వి.సత్యనారాయణ ఐపియస్, అదనపు ఎస్పి (అడ్మిన్) ఎ.సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

# ఐనవోలు మల్లన్న జాతరకు రండి







**-సీఎం రేవంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హైదరాబాద్, 08జనవరి, తరంగాలు :** హైదరాబాద్ జూబ్లీహిల్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసం నందు మంత్రి కొండ సురేఖ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు-2025 పురస్కరించుకొని (ఈ నెల 11 నుండి 18 వరకు) జరిగే ఉత్సవాల సందర్భంగా అటవీ దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి వేదమంత్రాలు నడుమ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, బొమ్మినేని రాకేష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, ఉత్సవ ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్,ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ ఈవో నాగేశ్వరరావు, పండితులు తదితరులు పాల్గొన్నారు.